# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 04 ఫిబ్రవరి 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 196

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## ఉప ఎన్నికలకు సిద్ధం కండి

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు

సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం

పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కెటిఆర్ పిలుపు

కెటిఆర్ పిటిషన్‌ను 10వతేదీకి వాయిదా వేసిన సుప్రీం

## బిజెపి జిల్లాల అధ్యక్షుల నియామకం

ఏడుగురు రెడ్డీలకు చాన్స్

15 మంది బీసీలకు అవకాశం

వైశ్యులు ఇద్దరు, కమ్మ ఒకరు

ఎస్సీలు ఇద్దరు, ఎస్టీలు నిల్

ఒకే ఒక్క మహిళకు దక్కిన చాన్స్



హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా 27 జిల్లాల అధ్యక్షుల ఎంపిక పూర్తయింది. మిగతా ఆరు జిల్లాల అధ్యక్షుల ఎన్నిక త్వరలోనే జరగనుంది. ఈ జిల్లాల్లో పోటీ తీవ్రంగా ఉండటంతో పెండింగ్ లో పెట్టినట్టు సమాచారం. 27 జిల్లాలకు గాను రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఏడుగురు ఉన్నారు. అలాగే వైశ్యులు ఇద్దరు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఒకరు ఉన్నారు. మొత్తంగా 10 మంది ఓసీలకు జిల్లా అధ్యక్ష పదవులు దక్కాయి. 15 మంది బీసీలకు ఈ సారి అవకాశం లభించింది. వీరిలో మున్నూరు కాపులు ఆరుగురు, గౌడ కులస్తులు నలుగురు, ఇతర బీసీలు ఐదుగురు ఉన్నారు. ఇద్దరు ఎస్సీలకు బీజేపీ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ పోస్టులు లభించగా.. ఎస్టీలకు అవకాశం ఇవ్వలేదు. మొత్తంగా 27 జిల్లాల అధ్యక్షుల్లో ఒక మహిళ ఉన్నారు. జనగామ చౌడ రమేష్, ఆసిఫాబాద్ శ్రీశైలం ముదిరాజ్, కామారెడ్డి నీలం చిన్న రాజులు, ములుగు బలరాం, మహబూబ్ నగర్ శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల యాదగిరి బాబు, మంచిర్యాల వెంకటేశ్వర్లు గౌడ్‌పెద్దపల్లి సంజీవరెడ్డి ,ఆదిలాబాద్ బ్రహ్మానందరెడ్డిలు నియమితులు అయ్యారు.



# నాలుగు కేటగిరీలు?

## ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ సిఫార్సు

మంత్రివర్గ ఉపసంఘానికి నివేదిక


రెండు దఫాలుగా అధ్యయనం చేసిన ఉపసంఘం

అనంతరం సీఎంతో భేటీ

నేడు మంత్రిమండలి ముందుకు.. ఆ వెంటనే శాసనసభలో చర్చ

హైదరాబాద్: రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన ఏకసభ్య కమీషన్ ఎస్సీ ఉప కులాలను నాలుగు కేటగిరీలుగా విభజించాలని సిఫార్సు చేసినట్లు తెలిసింది. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ తదితర రంగాల్లో వెనుకబాటు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ మేరకు నివేదించినట్లు సమాచారం. తొలి కేటగిరీలో అత్యంత వెనుకబడిన ఉప కులాలను, రెండో కేటగిరీలో మాదిగ, మాదిగ ఉపకులాలు, మూడో కేటగిరీలో మాల, మాల ఉపకులాలు, నాలుగో కేటగిరీలో ఇతర ఉప కులాలను చేర్చినట్లు తెలిసింది. ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ తమ నివేదికను సోమవారం సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం ఛైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, సభ్యులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబులకు అందజేశారు. నివేదికలోని అంశాలపై ఉపసంఘం ఛైర్మన్, సభ్యులు, ఎస్సీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, డైరెక్టర్ క్షితిజ, అదనపు సంచాలకులు ఉమాదేవి, శ్రీధర్ తదితర ఉన్నతాధికారులు సమావేశమై లోతుగా చర్చించారు. మధ్యాహ్నం ఒకసారి భేటీ అయిన ఉపసంఘం సభ్యులు.. రాత్రి మరోసారి సమావేశమై అందులోని సిఫార్సులు పరిశీలించారు.

## తెలంగాణ 'ఎప్'సెట్ షెడ్యూల్



హైదరాబాద్: తెలంగాణలో ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి ఇప్పటికే వెల్లడించింది. వీటిలో భాగంగా ఏప్రిల్ 29 నుంచి మే 5 వరకు ఎప్‌సెట్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 22 నుంచి ఎప్‌సెట్ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సోమవారం(ఫిబ్రవరి3) ఉన్నత విద్యామండలి ప్రకటించింది.ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరగనున్నాయి. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం పరీక్ష జరగనుంది. ఎప్‌సెట్ పరీక్షలు జేఎన్‌టీయూ నిర్వహిస్తోంది.పీజీ ఈసెట్ షెడ్యూల్ ఖరారు..తెలంగాణ పీజీ ఈసెట్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.మార్చి 17 నుంచి 19 వరకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.జూన్ 16 నుంచి 19 వరకు పరీక్షలు జరగనున్నాయి.కాగా, ఈ ఏడాది నిర్వహించనున్న అన్ని కామన్ ఎంట్రన్స్ పరీక్ష(సెట్)ల తేదీలను ఇప్పటికే రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఖరారు చేసింది. ఒకటి కంటే ఎక్కువ పరీక్షలు రాసే వారికి ఇబ్బంది రాకుండా సెట్ పరీక్షల తేదీలను వేర్వేరు రోజుల్లో ఖరారు చేశారు.




## డిప్యూటి సిఎం భట్టితో బిసి కమిషన్ సభ్యుల భేటీ

**హైదరాబాద్:** డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో బీసీ కమిషన్ సమావేశం అయ్యింది. ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో మల్లు భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పులు, అభ్యంతరాలు స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను వివరించారు. బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాలలక్ష్మి రంగు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో చర్చించడం జరిగింది. వివిధ విజ్ఞప్తులను

వాటి పర్యవసానాలను మంత్రితో కూలంకషంగా చర్చించడం జరిగింది. బిసి కమిషన్ కు మరిన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై సవివరంగా చర్చించారు.

# కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

మహాకుంభ్ నగర్: ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు వసంతపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి సోమవారం భక్తులు పోటెత్తారు. త్రివేణీ సంగమం హరహర మహాదేవ్ నినాదాలతో మార్మోగింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమంలో దాదాపు 10 లక్షల



మంది నాగసాధువులు, సన్యాసులు అమృత స్నానాలు చేశారు. మొత్తం రెండు కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు. అఖాడాల్లో మొదట శ్రీ పంచాయతీ అఖాడా మహా నిర్వాణీకు చెందిన సాధువులు అమృత స్నానం ఆచరించారు. ఆ తర్వాత వివిధ అఖాడాలకు చెందిన సన్యాసులు అమృత స్నానం చేశారు. అమృత స్నానం సందర్భంగా కత్తులు, త్రిశూలాలతో చేసిన విన్యాసాలతో నాగసాధువులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మౌనీ అమావాస్య రోజున చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో భద్రతను మరింత పటిష్ఠం చేశారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున 3.30 గంటల నుంచే పరిస్థితిని సమీక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తుల రాకపోకలు, పుణ్యస్నానాలు ప్రశాంతంగా సాగాయని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 34.97కోట్ల మంది పుణ్యస్నానాలు చేసినట్లు వెల్లడించారు.




## కెసిఆర్‌కు లీగల్ నోటీసులు




## బిజెపి అక్రమాలను అడ్డుకునే చర్యలు


స్పై కెమరాలు పంచామన్న కేజ్రీవాల్

# రైల్వే కేటాయింపుల్లో

## ఉభయ తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

**న్యూఢిల్లీ:** తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యం అవుతోందన్నారు. సోమవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీలించాం. రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తున్నాం. వందే భారత్ ట్రైన్లలో స్లీపింగ్ సీట్లపై ట్రయల్ జరుగుతోంది. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో 1,326 కి.మీ మేర ప్రస్తుతం కవచ్ టెక్నాలజీ ఉందని అన్నారు. మరో 1,026 కి.మీ.మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం. ఈ రైళ్ల ద్వారా పేద ప్రజలు ఎక్కువగా లబ్ది పొందనున్నారు' అని కేంద్ర మంత్రి తెలిపారు. ఏపీలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించామని కేంద్ర మంత్రి తెలిపారు. యూపీఏ హయాంతో పోల్చితే ఈ కేటాయింపులు 11 రెట్లు ఎక్కువన్నారు. రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామని.. ఈ స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు కేటాయించామన్నారు. ఏపీకి మరిన్ని నమో భారత్, వందేభారత్ రైళ్లు కేటాయించామన్నారు. రైళ్ల వేగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికత సాయంతో రైల్వేల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఇప్పటికే అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని..

అందుకే ఏపీ రైల్వే ప్రాజెక్టుల గురించి బ్జడెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.



తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు

కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాం

త్వరలో దేశమంతా దాదాపు

100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి




## ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి తెర

5న ఎన్నికలకు భారీగగా ఏర్పాట్లు




## కుంభమేళా తొక్కిసలాట దుర్ఘటన దురదృష్టకరం

వేగుచుక్క

# తెలంగాణలో కులగణన చేసి చూపాం



అసెంబ్లీ ఎన్నికల్లో గోల్‌మాల్ జరిగిందని తీవ్ర ఆరోపణలు చేశారు రాహుల్‌గాంధీ. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయన్నారు. ఎన్నికలకు ముందు ఐదు నెలల్లో 70 లక్షల ఓటర్లను చేర్చారని, దీనిపై ఈసీ సమాధానం చెప్పాలంటూ రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఐదు నెలల్లో కొత్తగా 70 లక్షల ఓటర్లు చేర్చారని.. షిర్డీలో ఒకే భవనంలో 7000 ఓటర్లను చూపించారంటూ రాహుల్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు పెరిగారని.. ఈసీ ఓటర్ల డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. ఇకపోతే ప్రధాని నరేంద్రమోడీకి, అమెరికా ప్రెసిడెంట్‌గా డొనాల్డ్ ట్రంప్ స్వీకారోత్సవానికి ఆహ్వానంపై ఆయన ఆరోపణలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా మారింది. రాహుల్ వ్యాఖ్యల్ని అధికార పక్షం తీవ్రంగా ఖండించింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యల్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలోని బిజెపి ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. దేశ విదేశాంగ విధానానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రకటనలు చేయవద్దని అన్నారు.
డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆహ్వానం పొందడానికి విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ని అమెరికాకు పంపాల్సిన అసవరం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఎగతాళి చేస్తూ, ఆర్థిక విధానాలను తీవ్రంగా పరిగణించాల్సి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. 'మేము అమెరికాతో మాట్లాడినప్పుడు, మా ప్రధానమంత్రి ఆహ్వానం కోసం విదేశాంగ మంత్రిని మూడు-నాలుగు సార్లు పంపము ఎందుకంటే మాకు పొడక్షన్ సిస్టమ్ ఉంది, మనం ఈ సాంకేతిక పరిజ్ఞానాలపై పని చేస్తుంటే, అమెరికా అధ్యక్షుడు ఇక్కడికి వచ్చి ప్రధానమంత్రిని ఆహ్వానిస్తారు' అని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. దీనిపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. 'ప్రతిపక్ష నాయకుడు అంత తీవ్రమైన, ఆధారాలు లేని ప్రకటనలు చేయవద్దు. ఇది రెండు దేశాల సంబంధాలకు సంబంధించిన విషయం. ఆయన దగ్గర ఆధారాలు ఉంటే, విదేశాంగ మంత్రి ఏ ప్రయోజనాల కోసం అమెరికా వెళ్లారో చెప్పాలని సవాల్ చేశారు. రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తుతూ.. లడఖ్‌లో చైనా సైన్యం చొరబాటు గురించి ప్రధాని చేసిన వాదనలకి విరుద్ధంగా భారత సైన్యం వాదలు ఉన్నాయనడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు మాట్లాడే మాటలకు ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.

## కెసిఆర్‌కు లీగల్ నోటీసులు

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ కు లీగల్ నోటీస్ జారీ అయ్యింది. అసెంబ్లీకి గైర్హాజరు నేపథ్యంలో కేసీఆర్‌కు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ ఇవాళ ఈ నోటీసులు పంపింది. అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్‌పై అనర్హత వేటు వేయాలని, శాసన సభలో అపోజిషన్ లీడర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని మాజీ సీఎం కేసీఆర్‌కు సభలో సభ్యునిగా కొనసాగే అర్హత లేదని నోటీసులో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కేసీఆర్ పోరాటం చేయాలని, లేదంటే అసెంబ్లీకి రాని కేసీఆర్‌ను వెంటనే అపోజిషన్ లీడర్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు స్పీకర్ సమన్లు జారీ చేసి వివరణ కోరాలని పేర్కొంటూ అసోసియేషన్ తరపు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా లీగల్ నోటీసులు పంపించారు.

## బిజెపి అక్రమాలను అడ్డుకునే చర్యలు

**స్పై కెమరాలు పంచామన్న కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ బుధవారం జరగనుండగా, బిజెపి, ఆ పార్టీ 'గూండాల' 'తప్పుడు పనులు, ఎన్నికల అక్రమాల'ను నమోదు చేయడానికి మురికివాడల్లో ప్రజలకు స్పై కెమెరాలు, బాడీ కెమెరాలను తమ పార్టీ పంచిందని ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ సోమవారం
వెల్లడించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు కేజ్రీవాల్ ఒక వీడియో సందేశం విడుదల చేస్తూ, ఆప్ చరిత్రాత్మక విజయం సాధించబోతున్నదని, బిజెపి తన ఆవిర్భావం తరువాత అత్యంత దారుణ పరాజయం ఎదుర్కొనబోతున్నదని, అందుకే అది 'అక్రమ ఎత్తుగడలకు' పూనుకుంటున్నదని పేర్కొన్నారు. బిజెపి గూండాల దుష్కృత్యాలను ఫోటోలు తీయడానికి గాను మేము మురికివాడల వాసులకు స్పై కెమెరాలు, బాడీ కెమెరాలు పంచాం. మేము పలు శీఘ్ర స్పందన బృందాలు (క్యుఆర్‌టిలు) కూడా ఏర్పాటు చేశాం, చట్టవిరుద్ధ కార్యకలాపాలను అడ్డుకోవడానికి, ఆ దుండగులు అరెస్టయ్యేలా చూడడానికి వారు పావు గంటలోగా అటువంటి ప్రదేశాలకు చేరుకుంటారు' అని ఆప్ చీఫ్ తెలిపారు. 'ఎన్నికల్లో విజయం కోసం బిజెపి తమ గూండాలను, ఢిల్లీ పోలీసులను విస్తృతంగా ఉపయోగించుకుంటుంది. వారు వోటర్లను, ముఖ్యంగా మురికివాడల్లోని వారిని బెదరించే యత్నం చేస్తారు' అని ఆయన ఆరోపించారు. బిజెపి కార్యకర్తలు మురికివాడల వాసులకు రూ. 3000 నుంచి రూ. 5000 వరకు ఇవ్వజూపి, ఎన్నికల రోజు వారిని వోటు చేయనివ్వకుండా నివారించేందుకు నల్ల ఇంకుతో వారి వేళ్లపై ముద్ర వేయజూస్తారని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి ఆరోపించారు.

'వారి డబ్బు తీసుకోండి, కానీ మీ వేలిపై ఇంకు ముద్ర వేయనివ్వకండి' అని ఆయన వోటర్లకు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బుధవారం (5న) పోలింగ్ జరగనున్నది. ఫలితాలను 8న ప్రకటిస్తారు.

## ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి తెర

**5న ఎన్నికలకు భారీగగా ఏర్పాట్లు**

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని దిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. సాయంత్రం 5గంటలకు అన్ని రాజకీయ పార్టీల మైకులు మూగబోయాయి. 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8వ తేదీన వారి భవితవ్యం తేలనుంది. పోలింగ్‌కు ముందు రెండు రోజులు కీలకం కావడంతో అప్రమత్తమైన ఎన్నికల సంఘం ప్రలోభాలను అరికట్టేందుకు నిఘా పెంచింది.
చివరి రోజున రాజకీయ పార్టీలు హోరాహోరీ ప్రచారం నిర్వహించాయి. అధికారం కాపాడుకునేందుకు అధికార ఆమ్‌ఆద్మీ పార్టీ అనేక హామీలతో ప్రజల్లోకి వెళ్లింది. రెండు దశాబ్దాలకు పైగా అధికారానికి దూరమైన భాజపా చివరి రోజు 22 రోడ్ షోలు నిర్వహించింది. ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేసింది. 2013కు ముందు పదిహేనేళ్లు పాలించిన కాంగ్రెస్.. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేసింది. మరోవైపు ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సంఘం ప్రకారం.. దిల్లీలో 1.56కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరికోసం 13,766 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా.. ఇందులో దివ్యాంగుల కోసం 733 కేంద్రాలున్నాయి.
పోలింగ్ కేంద్రాల వద్ద రద్దీని తెలుసుకునేందుకు క్యూ మేనేజిమెంట్ సిస్టమ్ అప్లికేషన్‌ను దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ముందస్తు పోలింగ్ సదుపాయం కల్పించగా.. ఇప్పటికే 7,980 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ నేపథ్యంలో దేశ రాజధానిలో భారీ సంఖ్యలో కేంద్ర బలగాలను మోహరించారు. 200 కంపెనీలకు పైగా సాయుధ బలగాలు, 15వేల మంది హోంగార్డులు, 35వేల మంది దిల్లీ పోలీసులు ఎన్నికల విధుల్లో ఉండనున్నారు. 3వేల పోలింగ్ బూత్‌లను సున్నితమైనవిగా గుర్తించిన ఎన్నికల అధికారులు.. కొన్ని ప్రాంతాల్లో డ్రోన్లతో పర్యవేక్షించేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి జనవరి 7 నుంచి ఇప్పటివరకు 1049 కేసులు నమోదయ్యాయి. లక్ష లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడంతోపాటు 1353 మందిని అరెస్టు చేశారు. రూ.77కోట్ల విలువైన 196 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## కుంభమేళా తొక్కిసలాట దుర్ఘటన దురదృష్టకరం

**న్యూఢిల్లీ:** కుంభమేళా తొక్కిసలాట సంఘటన దురదృష్టకరమని, ఆందోళన కలిగించే విషయమని సోమవారం సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ సంఘటనకు సంబంధించి ఉత్తరప్రదేశ్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ దేశ వ్యాప్తంగా వచ్చే భక్తుల భద్రత విషయంలో ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలైన పిల్‌ను తిరస్కరించింది. దీనిపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటు చేసుకున్న ఈ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ విశాల్ తివారీ అనే న్యాయవాది ఇటీవల సుప్రీం కోర్టులో పిల్ వేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా రాష్ట్రాలకు స్పష్టమైన విధానపరమైన మార్గదర్శకత్వాలు ఇవ్వాలని అందులో కోరారు. భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా నివారించేలా వీఐపీల కదలికలను ఆపాలని పిటిషన్‌లో ప్రస్తావించారు. దీనిపై యూపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ సంఘటనపై జ్యుడీషియల్ దర్యాప్తు జరుగుతోందని, ఇదే తరహాలో ఓ పిల్ హైకోర్టులో దాఖలైందని సుప్రీంకు తెలియజేశారు. ఇరుపక్షాల వాదనల విన్న అత్యున్నత న్యాయస్థానం తాజా
ఆదేశాలు ఇచ్చింది.

## దేశవ్యాప్తంగా ఒకే టోల్ విధానం

న్యూఢిల్లీ: ఒకే రకమైన టోల్ విధానం అమల్లోకి తసీఉకుని వచ్చే అవకాశం ఉందని
కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహన దారులందరికీ ఒకేరకమైన టోల్ విధానం అమలయ్యేలా 'ఏకరీతి టోల్ విధానం'పై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఇది చెక్ పెట్టనుందని తెలిపారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. రోడ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం, అధిక టోల్ ఛార్జీలు విధిస్తుండడంపై వాహనదారుల్లో అసంతృప్తి గురించి ప్రస్తావించిన సందర్భంలో ఏకరీతిన టోల్ విధానం గురించి గడ్కరీ మాట్లాడారు. అయితే, దీనికి సంబంధించిన అదనపు వివరాలేవీ పంచుకోలేదు. ప్రస్తుతం మన రోడ్లు అమెరికా రహదారులతో సమానంగా ఉన్నాయని పేర్కొన్నారు. తొలుత గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఆధారంగా పనిచేసే టోల్ విధానాన్ని అమలుచేస్తామని చెప్పారు.సోషల్‌మీడియాలో రోడ్లపై వచ్చే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణిస్తామని, సంబంధిత కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని గడ్కరీ హెచ్చరించారు. ప్రస్తుతం జాతీయ రహదారులపై 60 శాతం ట్రాఫిక్‌కు కార్లే కారణమని పేర్కొన్నారు. కానీ, వాటిద్వారా వస్తున్న ఆదాయం 20-26 శాతం మాత్రమే ఉంటోందని చెప్పారు. దీనికితోడు గత పదేళ్లలో కొత్తగా టోల్ ఎ÷-లాజాలు పెరగడంతో పాటు, ఛార్జీలు పెరగడం కూడా ప్రజల్లో అసంతృప్తికి కారణమని వివరించారు. 2023-24లో టోల్ రూపంలో రూ.64,809.86 కోట్లు వసూలైందని కేంద్రమంత్రి తెలిపారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఈ మొత్తం 35 శాతం మేర పెరిగిందని చెప్పారు. 2020-21లో సగటున రోజుకు 37 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు. ఈ ఏడాది ఈ రికార్డును అధిగమిస్తామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 7 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరిగిందని చెప్పారు.

## సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసరావుకే పగ్గాలు

**నెల్లూరు:** భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్).. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా వి. శ్రీనివాసరావు తిరిగి ఎన్నికయ్యారు .. నెల్లూరులో 27వ ఏపీ రాష్ట్ర మహాసభల్లో నూతన రాష్ట్ర కార్యదర్శిగా వి శ్రీనివాసరావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. 49 మందితో కూడిన నూతన రాష్ట్ర కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మరోవైపు.. 15 మందితో నూతన కార్యదర్శివర్గాన్ని ఎన్నుకున్నారు.. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా వెంకటేశ్వరరావు, బాబురావు, ప్రభాకర్ రెడ్డి, రమాదేవి, తులసీదాస్, వెంకటేశ్వర్లు, లోకనాథం, సురేంద్ర, సుబ్బరావమ్మ, రాంభూపాల్, ఉమామహేశ్వరరావు, బలరాం, మూలం రమేష్, ఏవీ నాగేశ్వరరావులను ఎంపిక చేశారు.. వీరిలో ఏవీ నాగేశ్వరరావు (ఎన్టీఆర్ జిల్లా), బి. బలరాం (పశ్చిమ గోదావరి జిల్లా)ను కొత్తగా కార్యదర్శి వర్గంలోకి తీసుకున్నారు.. కార్యదర్శి, కార్యదర్శివర్గంతో కలిసి ఉన్న 50 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో ఏడుగురు ఆహ్వానితులు, ఐదుగురు ప్రత్యేక ఆహ్వానితులు ఉన్నారు.. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించే పార్టీగా ఉన్న సీపీఎం.. తన ప్రజా సంఘాలతో మరింత ఉధృతంగా ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధమవుతోంది..

## 30 ఏళ్లుగా శాంతియుత ఉద్యమం చేశాం

**హైదరాబాద్:** తమ ఉద్యమంలో గత 30 ఏళ్లలో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు చోటివ్వకుండా తమ ఉద్యమం సాగిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చెప్పుల తయారీ, డప్పు వాయిద్యం తమకు వారసత్వంగా వచ్చాయన్నారు. తమ మూలాలు కాపాడుకునేందుకు త్వరలో సాంస్కృతిక కార్యక్రమం చేపడతామని చెప్పారు. 'ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994లో మొదలుపెట్టాం. 1996 మార్చిలో మొట్టమొదటి బహిరంగసభ నిర్వహించాం. ఉద్యమ విస్తరణ కోసం మొదటి రెండేళ్లు పనిచేశాం. వర్గీకరణ కోసం హైదరాబాద్‌లో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించాం.లక్షలమందిని సమీకరించినా ఎప్పుడూ సమస్య రాలేదు. ఎమ్మార్పీఎస్ ఎప్పుడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదు. అలా చేస్తే ఇన్నేళ్ళు ఉద్యమం నిలబడేది కాదు. అస్తిత్వం కోసమే మా సాంస్కృతిక ప్రదర్శన. దీనికి అనుమతిస్తే శాంతిభద్రతల సమస్య వస్తుందనడం అన్యాయం. ఆరు అంశాలు చూపుతూ అనుమతి నిరాకరిస్తూ నోటీసులు ఇచ్చారు. దానికి వివరణ ఇస్తూ మరో వినతిపత్రం ఇస్తాం. గాంధేయ మార్గంలోనే ప్రయాణం కొనసాగిస్తాం. లక్ష డప్పులు, వేయి గొంతుకల కార్యక్రమానికి సీఎం అనుమతి ఇవ్వాలి. ఫిబ్రవరి 7న కార్యక్రమం అనుమతికి మరోసారి వినతిపత్రం ఇస్తాం. గిన్నిస్ బుక్‌లో చోటు దక్కేలా కార్యక్రమం ఉండబోతోంది.' అని మందకృష్ణ మాదిగ అన్నారు.

## కృత్రిమ మేధలో రాణించేలా ఎఐ వర్సిటీ

**హైదరాబాద్:** తెలంగాణ యువతను 'కృత్రిమ మేధ'లో నిపుణులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏఐ సిటీని నిర్మించ బోతున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణ.. హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతామన్నారు. ఈ వర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తోన్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పొరేషన్(డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డీటీసీసీ.. భారత్‌లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించినందుకు శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించినట్లు శ్రీధర్ బాబు తెలిపారు.
ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'యువత వినూత్నంగా ఆలోచించాలి. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్‌వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ.. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు హైదరాబాద్ నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి. అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యమున్న మానవ వనరులను మేం అందిస్తాం. నిశ్చింతగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టొచ్చు' అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## కృత్రిమ మేధలో రాణించేలా ఎఐ వర్సిటీ

**హైదరాబాద్:** తెలంగాణ యువతను 'కృత్రిమ మేధ'లో నిపుణులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏఐ సిటీని నిర్మించ బోతున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణ.. హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతామన్నారు. ఈ వర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తోన్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పొరేషన్(డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డీటీసీసీ.. భారత్‌లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించినందుకు శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించినట్లు శ్రీధర్ బాబు తెలిపారు.
ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'యువత వినూత్నంగా ఆలోచించాలి. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్‌వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ.. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు హైదరాబాద్ నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి. అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యమున్న మానవ వనరులను మేం అందిస్తాం. నిశ్చింతగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టొచ్చు' అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## ఉప ఎన్నికలకు సిద్ధం కండి



**హైదరాబాద్:** బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ సోమవారం నాటికి వాయిదా పడింది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాలయాపన చేస్తున్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే, ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి ఈ నెల 10వ తేదీన విచారిస్తామని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన వారిపై వేటు పడటం ఖాయమని, ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ , అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీలో చేరారు. వీళ్లపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు
ముగిసేదాకనా అని ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది.

## బిసి కులగణనపై ప్రభుత్వం కాకి లెక్కలు

కరీంనగర్: బిసి కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కులగణన నివేదికపై సోమవారం కరీంనగర్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కులగణనతో కోటి 15 లక్షల ఇళ్లు, జనాభా 3. 70 కోట్లు అని తేల్చిందని , అయితే దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిలు ఉన్నట్లు తెలుస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చారని ఆరోపణలు చేశారు. బిసిలు 46 శాతం ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి గుండె మీద చేసుకుని చెప్పాలని డిమాండ్ చేశారు. కరెక్టే అయితే సర్వేలో తానిచ్చిన వివరాలు, తన పేరు ఆధార్ కార్డు కొడితే రావాలని చెప్పారు. సర్వే రిపోర్ట్ ను వెబ్ సైట్లో అందుబాటులో ఉంచాలని కవిత డిమాండ్ చేశారు. కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిస్ అయిన వారి కోసం మళ్లీ అవకాశం ఇవ్వాలన్నారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. శాసనసభలో లఘు చర్చతో లాభం లేదన్నారు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపని ప్రశ్నించారు. జిల్లా పర్యటనలో భాగంగా పెద్దపల్లికి చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మేమెంతుంటే.. మాకంత వాటా అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారని గుర్తుచేశారు. దానిప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లీంలు.. మొత్తం కలిపి 56 శాతం జనాభా ఉందని చెప్పారు. రిజర్వేషన్లను అమలు చేయాలంటూ రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారని నిలదీశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇండ్లు, 3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలిందని చెప్పారు. 2014లో నాటి సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 1.03 కోట్ల ఇండ్లు, 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలిందని వెల్లడించారు. అప్పుడు నాలుగేండ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇండ్లు, పెరిగాయి. 2014-2024 వరకు పదేండ్లలో ఎన్ని ఇండ్లు, ఎంత జనాభా పెరిగి ఉండాలన్నారు. ఎన్ని కుటుంబాలు పెరగాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని, రాష్ట్ర జనాభా 3 కోట్ల 70 లక్షలు అని చెబుతున్నదని తెలిపారు. 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇండ్లు పెరిగితే.. 2014 నుంచి పదేండ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుందని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం బాధాకరమని చెప్పారు. ఇది ఎంతవరకు సబబని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేసుకుని చెప్పాలన్నారు. ఈ కాకి లెక్కలతో అయినా బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు.
రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా మోసాన్ని బీహార్, కర్ణాటకలో చేసిందని విమర్శించారు. తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సకల జనుల సర్వేకు, ఇప్పటి ఈ సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తున్నదని చెప్పారు. సకల జనుల సర్వేలో ఓసీల జనాభా చాలా తక్కువ అని తేలిందని, ఇప్పుడు చాలా ఎక్కువగా కనిపిస్తున్నదని వెల్లడించారు. దీని వెనుకున్న మతలబు ఏమిటో ప్రభుత్వం చెప్పాలన్నారు. కేవలం ఓసీల జనాభా పెరిగి బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా తగ్గుతుందా అని ప్రశ్నించారు. సకల జనుల సర్వే ద్వారా కేసీఆర్ మొదటి అడుగు వేశారని, ఆ సర్వే డేటా ఆధారంగా కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. తెలంగాణ జాగృతి, బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు చేసిన ఉద్యమాల వల్ల బీసీ జనాభా వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేసిందన్నారు. దీన్ని ప్రజాస్వామిక వాదులంతా స్వాగతించాలని చెప్పారు. తెలంగాణ జాగృతి ఉద్యమాలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. డెడికేటెడ్ కమిషన్ ద్వారానే కులగణన జరగాలని కోరినా ప్రభుత్వం ఎ÷-లానింగ్ శాఖ చేత సర్వే చేయించిందని విమర్శించారు. సర్వే సరిగ్గా జరలేదని ప్రతి ఒక్కరి మనసుల్లో ఉందని చెప్పారు. తమ ఇండ్లకు సర్వే కోసం రాలేదని ప్రతీ గ్రామంలో చాలా మంది అంటున్నారని వెల్లడించారు. సర్వే సరిగ్గా జరగకపోతే డేటా వాస్తవమైనదా కాదా అన్న అనుమానాలు కలుగుతున్నాయని వెల్లడించారు. బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం సర్వే డేటాను సమీక్షకు పెట్టాలని డిమాండ్ చేశారు. 3.5 కోట్ల సర్వే పత్రాలను ప్రజల స్క్రూటినికీ అందుబాటులోకి పెట్టాలని, స్క్రూటినీకి 15 రోజుల సమయం ఇవ్వాలన్నారు. అసెంబ్లీలో దీనిపై కేవలం స్వల్పకాలిక చర్చ పెడుతామని ప్రభుత్వం చెప్పడం బాధాకరమని చెప్పారు. బీసీలంటే అంత చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. చిన్న చర్చ పెట్టి ఏం లాభం చేస్తారని నిలదీశారు. బీసీ అంశాలు, ఎస్సీ వర్గీకరణ అంశంలో రాజకీయాలు తగదన్నారు.

# విపత్తులు సమయాల్లో ప్రజలకు అండగా నిలవాలి.

## - 'ఆపద మిత్ర' శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఫిబ్రవరి 03**




అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణమే స్పందిస్తూ ప్రజలకు అండగా నిలువాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కమ్యూనిటీ వాలంటీర్లకు సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సూచనల మేరకు కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎంపిక చేసిన సుమారు 300 మంది కమ్యూనిటీ వాలంటీర్లకు ఇరవై రోజుల పాటు 'ఆపద మిత్ర' కార్యక్రమం పేరిట శిక్షణను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతిపరంగా కానీ, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో స్థానికంగా ఉండే సామాజిక కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలనే ముఖ్య ఉద్దేశ్యంతో వారికి ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ అందించే కార్యక్రమానికి 2016 లో శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రయోగాత్మక దశగా దేశంలోని 30 జిల్లాలలో మొదటగా ఈ తరహా శిక్షణ అందించారని, దీనివల్ల మంచి ఫలితాలు రావడంతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలో వాలంటీర్లను ఎంపిక చేసి ఆపద మిత్ర పేరిట శిక్షణ అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ఎంతో కీలకమైనదని, అన్ని అంశాలను శ్రద్ధగా ఆకళింపు చేసుకోవాలని, విపత్తులు సంభవించిన సమయాలలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని హితవు పలికారు. ఏవైనా అంశాలు అర్థం కాకపోతే నిస్సంకోచంగా వాటి గురించి అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఆపద మిత్ర కార్యకర్తలకు మొదటి విడత శిక్షణ సమయంలో గుర్తింపు కార్డుతో పాటు, ధ్రువీకరణ పత్రం అందజేస్తారని, రెండవ దశ శిక్షణలో బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తారని, మూడవ విడత శిక్షణ పూర్తి చేసుకున్న

వారికి సుమారు 10 వేల రూపాయల వరకు విలువ గల ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ఉపయోగపడే పరికరాలను అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి టి.పరమేశ్వర్, కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీలలో "సత్యశోధక్" విద్యార్థుల విజయభేరి.

## - నలుగురికి ప్రథమ, ఇద్దరికి ద్వితీయ, మరో ఇద్దరికి ప్రోత్సాహక ఛాంపియన్ షిప్ అవార్డులు.

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, ఫిబ్రవరి 3:**




విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కూకట్ పల్లిలో పి.యన్. యం.ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో సత్యశోధక్ పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొనగా, నలుగురు విద్యార్థులు ప్రథమ, ఇద్దరు విద్యార్థులు ద్వితీయ మరో ఇద్దరు విద్యార్థులు ప్రోత్సాహక ఛాంపియన్ షిప్ అవార్డులు సాధించి విజయభేరి మోగించారు. పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఎనిమిదికి ఎనిమిది మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ప్రతిష్టాత్మకమైన బహుమతులు అందుకోవడం విశేషం. ముఖ్య అతిథి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ మధు వారణాసి, విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ సీఈఓ హరిచరణ్ లు విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందించి అభినందించారు. అబాకస్ వివిధ విభాగాలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రథమ టాపర్లుగా టి. శివాని (జూనియర్ లెవెల్ 3), యన్. కార్తీక (సీనియర్ లెవెల్ 2), రాష్ట్ర స్థాయి ద్వితీయ టాపర్లుగా యన్. అవంతిక (జూనియర్ లెవెల్ 2), కె.అనన్య పాటిల్ (సీనియర్ లెవెల్ 3), వి. సాద్వి (జూనియర్ లెవెల్ 1 విజువలైజెషన్ )నిలువగా వేదిక్ మ్యాథ్స్ వివిధ విభాగాలలో రాష్ట్ర స్థాయి టాపర్లుగా టి. నిహాల్ (వాల్యూమ్ 2), కె. హర్షిత్ (వాల్యూమ్ 5), రాష్ట్ర స్థాయి ద్వితీయ టాపర్ గా కె. రోహిత్ (వాల్యూమ్ 4) ఛాంపియన్ షిప్ అవార్డులు సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరచి టాపర్లుగా నిలువడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వం ప్రతినిధులు ప్రసాద్, సతీష్ మారుతి, వినాయక్, పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, పూజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కిడ్స్"లో అక్షరాభ్యాస మహోత్సవము.








**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఫిబ్రవరి 3**

పట్టణంలోని ఆర్కిడ్స్ పాఠశాలలో "జ్ఞాన సరస్వతి" పుట్టినరోజు సందర్భంగా "అక్షరాభ్యాస మహోత్సవము"ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవమునకు చిన్నారులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో విచ్చేసి అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. జ్ఞాన సరస్వతి యొక్క దీవెనలు, ఆశీస్సులు తమ యొక్క చినారులపై ఎల్లవేళలా ఉండేలా భక్తిశ్రద్ధలతో పూజలో నిమగ్నమై మహోత్సవమును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలకలు, బలపములు మరియు పెన్నులు సరస్వతి దేవి దగ్గర ఉంచి వాటికి పూజ నిర్వహించి చిన్నారులందరికి అందించారు. చిన్నారులతో పలకలపై అక్షరాలు దిద్దించారు. అదేవిధంగా వేద పండితులు చిన్నారులందరిని వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం పాఠశాలలోనే విద్యార్థులందరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు "జ్ఞాన సరస్వతి" ముందు ఉన్న పెన్నులు వితరణ చేశారు. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల చైర్మన్ అండ్ ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, వారికి రాబోయే పబ్లిక్ పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలో అవగాహనను కల్పిస్తూ, 10 జీపీఏ సాధించడానికి వారికి దిశ నిర్దేశం చేశారు. మన ఆత్మవిశ్వాసం మన విజయానికి మూలాదారం అని విద్యార్థులకు తెలియజేశారు. భవిష్యత్తులో విజ్ఞానవంతులు కావాలని, అమ్మవారి ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అండ్ ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి, ఆర్కే గ్రూప్ ఆఫ్ సీఈఓ జైపాల్ రెడ్డి, డైరెక్టర్ సదాశివరెడ్డి, వైస్-ప్రిన్సిపాల్ భూలక్ష్మి, డైరెక్టర్ వసంత, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపఎన్నికల పోరుకు సిద్ధమవ్వండి..



తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య హాట్ హాట్‌గా విమర్శలు, ఆరోపణలు నడుస్తున్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేయటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలంతా.. ఉపఎన్నికలకు సిద్ధం కావాలని కేటీఆర్ ట్విట్టర్ వేదికగా పిలుపునిచ్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యలపై అనర్హత వేటు వేయాలంటూ.. కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. విచారణను ఈనెల 10వ తేదీకి వాయిదా వేసింది.

తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు మరింత రసవత్తరంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మరో కీలక పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలంతా ఉప ఎన్నికల పోరుకు సిద్ధం కావాలంటూ.. కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం (ఫిబ్రవరి 3న) కేటీఆర్ ట్వీట్ చేయటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. "సుప్రీంకోర్టు గత తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద వేటు పడటం ఖాయంగా కనిపిస్తోంది. ఫిరాయింపుదారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం సాధ్యమయ్యే పని కాదు." అంటూ కేటీఆర్ ట్వీట్‌లో చేశారు. అయితే.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో జంప్ అయిన ఎమ్మెల్యేల వ్యవహారంలో కేటీఆర్.. సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ మీద సోమవారం (ఫిబ్రవరి 03న) సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. గతంలోనూ ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌తో కలిపి విచారణ జరుపుతామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది.

**కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ మీద సోమవారం (ఫిబ్రవరి 03న) సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. గతంలోనూ ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌తో కలిపి విచారణ జరుపుతామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది.**

ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కాలయాపన చేస్తున్నారంటూ కేటీఆర్ సుప్రీంకోర్టులో జనవరి 29వ తేదీన రిట్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోర్టును కోరారు.

మరోవైపు.. ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ మీద ఇప్పటికే విచారణ నడుస్తోంది. ఈ క్రమంలో.. కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌తో పాటు తాజాగా కేటీఆర్ వేసిన పిటిషన్‌ను కలిపి 10వ తేదీన విచారించనున్నట్టు సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఫిరాయింపుదారుల మీద వేటు ఖాయమని..

ఉప ఎన్నికలకు సిద్ధం కావాలని గులాబీ కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునివ్వటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే.. పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై 2 రోజుల క్రితం సుప్రీం కోర్టులో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేదాకనా అంటూ గట్టిగానే ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

# చేనేత కార్మికులకు గుడ్‌న్యూస్..

తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులకు గుడ్‌న్యూస్ చెప్పింది. 'వర్కర్ టు ఓనర్' పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. త్వరలోనే అర్హులను గుర్తించి తొలుత సిరిసిల్ల జిల్లాలో పథకాన్ని అమలు చేయనున్నారు. పథకంలో భాగంగా ఒక యూనిట్ కింద రూ.8 లక్షల విలువైన 4 లూమ్స్ ఇవ్వనున్నారు. యూనిట్ విలువలో 50 శాతం సబ్సిడీ, 40 శాతం బ్యాంక్ లోన్, 10 శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుందని సమాచారం.

చేనేత కార్మికులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. కార్మికుల కోసం మరో సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టేందుకు రెడీ అవుతోంది. 'వర్కర్ టు ఓనర్' పథకం ద్వారా చేనేత కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రణాళికలను రెడీ చేస్తోంది. ఈ పథకం కింద, కార్మికులకు అత్యాధునిక పవర్ లూమ్ యూనిట్లను మంజూరు చేయనున్నారు. పథకం అమల్లో భాగంగా.. గతంలో నిర్మించిన వీవింగ్ షెడ్లలో పవర్ లూమ్స్ ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులకు అప్పగించేందుకు సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. ముందుగా ఈ పథకాన్ని సిరిసిల్ల జిల్లాలో అమలు చేయనున్నట్లు తెలిసింది. జిల్లాలో అర్హులను గుర్తించి ఆధునిక పవర్ లూమ్స్ అప్పగించే ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు జౌళిశాఖ అధికారులు తెలిపారు.

ఈ పథకం కింద ప్రతి యూనిట్‌కు రూ. 8 లక్షల విలువైన నాలుగు పవర్ లూమ్స్ మంజూరు చేయనున్నారు. ఆ 8 లక్షల్లో 50 శాతం అంటే 4 లక్షలు ప్రభుత్వం సబ్సిడీగా అందించనుంది. మిగిలిన 40 మొత్తాన్ని బ్యాంకు లోన్లు మంజూరు చేయనుంది. లబ్ధిదారులు కేవలం 10 శాతం అంటే 80 వేలు చెల్లిస్తే సరిపోతుంది.

తక్కువ రుణంతో బ్యాంకు రుణం మంజూరు కాగా.. దాన్ని విడతల వారీగా చెల్లించుకోవచ్చు. ఈ పథకం చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కలిగించను ందని అధికారులు తెలిపారు. వర్క్ టు ఓనర్ పథకం అమలయితే.. చేనేత రంగంలో కార్మికుల ఆర్థిక స్థితి మెరుగుపడే అవకాశ ముందని అంటున్నారు. ప్రస్తుతం కార్మికుల కుగా ఉన్న నేతన్నలు ఓనర్లుగా మారి ఆదాయ ం పెంచుకునే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. ఉపాధి అవకాశాలు కూడా విస్తృతంగా ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

పైలట్ ప్రాజెక్టుగా ముందుగా.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. జిల్లాలో విజయవంతమైన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని విస్తరించేందుకు రేవంత్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.






**వేగుచుక్క న్యూస్:నగరంలోని బ్యాంక్ కాలనిలోని సత్యనారాయణ స్వామి దేవాలయంలో న్యూ ఆంజనేయస్వామి దేవాలయంకు శంకుస్థాపన కార్యక్రమం వసంత పంచమి సందర్భంగా సోమవారం ఘనంగా నిర్వహించారు.**

# నలందలో ఘనంగా "వసంత పంచమి" వేడుకలు.









**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, ఫిబ్రవరి 3**

**పాల్గొన్న పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్.**

**నూతన విద్యార్థులకు సరస్వతి మంత్రోపదేశం, అక్షరాభ్యాసం.**

పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద హై స్కూల్ లో వసంత పంచమి (మాఘ శుద్ధ పంచమి )జ్ఞాన సరస్వతి జన్మదినం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్ జ్యోతి వేలిగించి సరస్వతీ మాత పూజ కార్యక్రమం ప్రారంభించారు. కరెస్పాండంట్ ప్రసాద్, వారి సతిమణి సుజాత సాంప్రదాయ పద్ధతిలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ ప్రసాద్ మాట్లాడుతూ, వసంత పంచమి అంటే వసంత రుతువు ప్రారంభం అని తెలిపారు. భారతదేశం లో కాశ్మీర్, భాసరా లో సరస్వతి దేవి పుణ్యక్షేత్రాలు ఉన్నాయని తెలిపారు. నలంద స్కూల్ విద్యార్థులకు సరస్వతి దేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండి, జ్ఞానాన్ని ప్రసాదించాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు రానున్న బోర్డ్ పరీక్షల్లో, సరస్వతి మాత ఆశీస్సులతో విజయం సాధించాలని వేడుకున్నారు. వసంత పంచమి సందర్భంగా 2025-26 విద్యా సంవత్సరానికి సుమారు 70 కొత్త అడ్మిషన్లు కావడం శుభసూచకమని ఆయన పేర్కొన్నారు. కొత్తగా అడ్మిషన్లు అయిన విద్యార్థులకు సరస్వతి మంత్రోపదేశం, అక్షరాభ్యాసం చేయించారు. నూతనంగా నూతన అడ్మిషన్లు చేసిన తల్లిదండ్రులకు యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





## సరస్వతీరాజ్ హరిదా" కవితలు, కథల పోటీలకు ఆహ్వానం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఫిబ్రవరి 3:**

హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో, నవ్య భారతి గ్లోబల్ విద్యాసంస్థల సంయుక్త నిర్వహణలో అంతర్జాతీస్థాయి "సరస్వతి రాజ్ హరిదా " తెలంగాణ భాషలో కవితలు, కథల పోటీలకు సంబంధించిన కరపత్రాలను నవ్య భారతి గ్లోబల్ స్కూల్ ఆవరణలో ప్రముఖ వైల్డ్ ఫోటోగ్రాఫర్, నవ్య భారతి గ్లోబల్ స్కూల్ అధినేత క్యాతం సంతోష్ కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ, పోటీలో పాల్గొని కవులు, కవయిత్రులు, రచయితలు, తెలంగాణ భాషలోనే రచనలు చేయాల్సి ఉంటుందని, మే 30 వ తేదీ లోపు ఘనపురం దేవేందర్, ఇంటి నెంబరు 9-8-9, గాజుల్ పే, నిజామాబాద్, తెలంగాణ, 503001 చిరునామాకు తమ రచనలను పంపాలని కోరారు. పోటీల వివరాల కోసం 9030033331 నెంబర్ కు వాట్సఅప్ ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు. మొదటి ఉత్తమ కవితకు పదివేల రూపాయల నగదు బహుమతి, తరువాతి తొమ్మిది ఉత్తమ కవితలకు వెయ్యి రూపాయల చొప్పున నగదు పురస్కారాలు అందజేస్తామని ఆయన తెలిపారు. డిసెంబర్ 4న నిర్వహించే హరిదా రచయితల మహాసభలో కవి కథకుల సమ్మేళనంతో పాటు పురస్కారాల ప్రదాన సభ ఉంటుందని ఆయన వివరించారు. తెలంగాణ భాషలో మరింత సాహిత్యం రావాలన్న సంకల్పంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కరపత్రాల ఆవిష్కరణలో తెలంగాణ భాషలో తొలి కవితా సంకలనాన్ని వెలువరించిన కవి పంచ రెడ్డి లక్ష్మణ్, నరాల సుధాకర్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.





**తెలంగాణ భాషలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహణ.**

**కరపత్రాలు ఆవిష్కరించిన ఎన్ జిఎస్ అధినేత క్యాతం సంతోష్ కుమార్.**

**పాల్గొన్న హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్.**

## కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ దిష్టి బొమ్మ దగ్ధం.

### - బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష చూపారని కాంగ్రెస్ ఆగ్రహం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఫిబ్రవరి 3:**




కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై చిన్న చూపు చూశారని నుడా ఛైర్మన్ కేశ వేణు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్? తాహెర్ బిన్ హందాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం నగరంలోని పూలాంగ్ చౌరస్తాలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మను దహనం చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేశ వేణు , తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలు రూ.1,60,000 కోట్ల పన్ను కడుతున్నారని, కానీ బడ్జెట్లో మాత్రం నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణాకు నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిందన్నారు. తెలంగాణ ప్రజలు పన్నులు కట్టడం లేదా అని ప్రశ్నించారు. ఈ విషయమై బీజేపీ నాయకులను ప్రజలు నిలదియాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్? అంతిరెడ్డి రాజారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, అబుద్ బిన్, రాష్ట్ర మైనారిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉబెద్ బిన్, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి స్పేస్ పాఠశాలలో ఘనంగా "వసంత పంచమి"

### - సరస్వతి మాతలుగా దర్శనం ఇచ్చిన విద్యార్థులు.







**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఫిబ్రవరి 3:**

నగరంలోని మహాలక్ష్మి నగర్ లో గల వాసవి స్పేస్ పాఠశాలలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. విద్యార్థులను సరస్వతి మాతగా అలంకరించి వేడుకలు కన్నుల పండుగ నిర్వహించారు. బాసర సరస్వతి ఆలయంలో పూజలు నిర్వహించిన మాదిరిగానే పాఠశాలలో సరస్వతి మాతలకు అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం సిబ్బంది సరస్వతి మాతలను దర్శించుకున్నారు. విద్యార్థులు గుర్రం, ఏనుగు లు గా అలంకరించి వారిపై సరస్వతి మాతలను కూర్చోబెట్టి ఊరేగించారు. అనంతరం పాఠశాల ఆవరణలో సరస్వతి మాతలను ద్విచక్ర వాహనాలపై ఊరేగించారు. విద్యార్థులు సరస్వతి మాతలను దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు.



